keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

మంగళవారం, 15 ఆగష్టు 2023 | 08

## దేశ సంపద దోపిడీ..

- అప్పుడు ఆంగ్లేయులు.. ఇప్పుడు అదానీలు..
- దేశ సంపదను తాకట్టు పెడుతున్న ప్రధాని మోడీ
- దేశానికి సీఎం కేసీఆర్ సేవలు అవసరం..
- సమగ్ర ప్రణాళిక... విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి



2

# సీఎం కేసీఆర్‌కు మురికినీళ్ల కానుక..

## మురికినీటిని ముఖ్యమంత్రికి పోస్ట్ చేసిన బీఎస్పి శ్రేణులు

- కిన్నెరసాని మురికినీరు సరఫరాతో ప్రజాగ్రహం
- ప్రజల సహనానికి హద్దు ఉంటుంది
- బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్




**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**

కొత్తగూడెం ప్రజల చిరకాల వాంఛ అయిన కిన్నెరసాని మంచినీటి పథకం లోప భూయిష్టంగా, అవినీతిమయంగా మారిందని బీఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గత కొద్దిరోజులుగా కిన్నెరసాని నీరు బురదమయంగా రావడంతో బీఎస్పి పార్టీ శ్రేణులతో కలిసి పలు రకాల నిరసనలు ఆందోళనలు చేపట్టినా అధికారుల్లో మార్పు రాకపోవడంతో పాటు సోమవారం కూడా కిన్నెరసాని నీటి కుళాయిల నుంచి బురద నీరు రావడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం పార్టీ శ్రేణులతో కలిసి పోస్ట్ ఆఫీస్ ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం పార్సిల్ చేసిన మురికి నీటిని ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పోస్ట్ చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మంచినీరు అందించాల్సింది పోయి మురికినీరు సరఫరా జరుగుతుందని మున్సిపల్ అధికారులకు విన్నవించినప్పటికీ ఏమాత్రం ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోనే వర్షాకాలంలో మురికి నీటిని సరఫరా చేస్తున్నా... పట్టించుకునే నాధుడే కరువయ్యారని, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుందని,ఒకటికి పది సార్లు శుద్ధి చేసిన నీటిని మంచినీటి కుళాయిల ద్వారా పంపిణీ చేయాలనే కనీస జ్ఞానం లేని అధికారులను తీరును చూస్తుంటే ప్రజల ఆరోగ్యంపై,వారి ప్రాణాలపై ఎంత నిర్లక్ష్యం ఉందో మురికినీటి సరఫరాను పరిశీలిస్తే అర్థమవుతుందని అన్నారు.ఈ మేరకు కిన్నెరసాని పైపులైన్ల నుంచి కుళాయిల ద్వారా సరఫరా అయ్యే నీటిని ముఖ్యమంత్రి కేసీఆర్ కు పోస్టల్ శాఖ నుంచి పోస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. అధికారులకు ఎన్ని మార్లు విజ్ఞప్తి చేసుకున్నా, ఆందోళనలు చేసినా వారికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. ఇక చేసేది లేకే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఆ నిర్ణయంలో భాగంగానే మురికి నీటిని పోస్ట్ చేయడం జరిగిందని వివరించారు. ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే ఏ ఒక్క అధికారిని విడిచిపెట్టేది లేదని స్పష్టం చేశారు. నీటిని సేవించి ఎవరికైనా అనారోగ్యం చేస్తే అందుకు పూర్తి బాధ్యత మున్సిపల్ అధికారులే వహించాల్సి ఉంటుందని అన్నారు. మురికి నీటిని ఇదేవిధంగా ఇళ్లల్లోకి సరఫరా చేయాలని చూస్తే 16వ తేదీన మున్సిపల్ కార్యాలయాన్ని ప్రజలు, బీఎస్పీ పార్టీ శ్రేణులతో ముట్టడించడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, సాయి, కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడు వంగా రవిశంకర్, ధూమల రాకేష్, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.



2

ఎందరో త్యాగధనుల ఫలితమే

## స్వాతంత్ర్యం

- స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేవి
- తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినం
- కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు..
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశ,అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలు
- బంగారు తెలంగాణ సాధన యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్



## జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

### కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**

జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక జిల్లా ప్రజలకు 77 స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. సోమవారం ప్రగతి మైదానంలో కలెక్టర్ ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులచే నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమాలకు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. స్టాల్స్ పరిశీలించిన కలెక్టర్ ఆయా శాఖల శాఖ పరంగా జరిగిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. అన్ని శాఖల అధికారులు, సిబ్బంది ప్రగతి మైదానానికి చేరుకోవాలని చెప్పారు. ఉదయం 11గంటలకు ప్రగతి మైదానంలో ముఖ్య అతిథి ప్రభుత్వ విప్ రేగా కాంతారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విప్ ప్రసంగిస్తారని చెప్పారు. అనంతరం పాఠశాలల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, స్టాళ్లు సందర్శన, అసెట్స్ పంపిణీ ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాంబాబు, మసూదన్ రాజ్, ఎఎస్పీ విజయ్ కుమార్, ఉద్యాన అధికారి జినుగు మరియన్న, వ్యవసాయ అధికారి అభిమన్యుడు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సంజీవరావు, జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, మహిళా సంక్షేమ అధికారి సబిత, బిసి సంక్షేమ అధికారి ఇందిర, ఆర్డిఓ శిరీష, తహసిల్దార్ పుల్లయ్య, ఏఓ గన్యా తదితరులు పాల్గొన్నారు.

## ఎందరో త్యాగధనుల

# ఫలితమే స్వాతంత్ర్యం

- స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేవి
- తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినం
- కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు..
- రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశ,అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలు
- బంగారు తెలంగాణ సాధన యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు
- 77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**

ఎందరో త్యాగధనుల ఫలితమే స్వాతంత్ర్యమని, స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివిని, తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమని, కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు సాగుతోందని, రాష్ట్రంలో సంక్షేమ పథకాలు దేశ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలు అందుకుంటున్నా యని, బంగారు తెలంగాణ సాధన యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వా ములు కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపునిచ్చారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పిస్తూ ప్రభుత్వ విప్ రేగా కాంతారావు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బ్రిటిష్ పాలకుల చేతిలో బందీ అయిన మన దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమికొట్టడానికి ప్రాణాలను లెక్క చేయకుండా పోరాడారన్నారు. నాటి పోరాట వీరులు, జాతీయ ఉద్యమ నాయకులకు దేశంపట్ల ఉన్న నిబద్ధత, దేశభక్తి వల్లనే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటానికి నాటి స్వాతంత్ర్య పోరాటమే స్ఫూర్తి అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు సాగుతోందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ వైపు పయనిస్తోందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అనేక చారిత్రాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కేంద్రం నుంచి నిధులు రాకున్నా.. రైతులకు, దివ్యాంగులకు, బీసీలకు, దళితులకు, గిరిజనులకు సంక్షేమ పథకాలను ఆపకుండా ప్రజలకు ధైర్యాన్ని కల్పిస్తున్న ఘనత కేసీఆర్కే దక్కుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ప్రారంభించిన రైతుబంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, దళితబంధుతో పాటు అనేక సంక్షేమ పథకాలు దేశ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలను సొంతం చేసుకున్నాయన్నారు. రాష్ట్రంలోని సబ్బండ వర్గాలకు సంక్షేమ పథకాలు అందు




తున్నాయన్నారు. సంక్షేమ రంగానికి విశేషమైన ప్రాధాన్యత కల్పించడంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు సమాజంలో గౌరవప్రదంగా బతుకుతున్నారన్నారు. కేసీఆర్ అద్భుత మైన నిర్ణయాలను తీసుకుంటూ యావత్తు దేశం దృష్టిని ఆకర్షిస్తున్నా యన్నారు. స్వాతంత్ర్య పోరాట స్మృతులను స్మరించుకోవడంతోపాటు సీఎం కేసీఆర్ చేపడుతున్న బంగారు తెలంగాణ సాధన యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు, బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ప్రజలకు పిలుపునిచ్చారు.

# దేశ సంపద దోపిడీ..

- అప్పుడు ఆంగ్లేయులు.. ఇప్పుడు అదానీలు..
- దేశ సంపదను తాకట్టు పెడుతున్న ప్రధాని మోడీ
- దేశానికి సీఎం కేసీఆర్ సేవలు అవసరం..
- సమగ్ర ప్రణాళిక... విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్
- బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు కర్నే మురళి

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**

దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేశారని, వారి త్యాగాల ఫలితమే మనం జరుపుకుంటున్న 77వ స్వాతంత్ర్య దినోత్సవమని, ఆంగ్లేయులు నాడు దేశాన్ని దోచుకుంటే.. ఇప్పుడు ప్రధాని మోడీ నాయకత్వంలో ఆయన స్నేహితులైన అంబానీ, అదానీలకు దోచిపెడుతున్నారని బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కర్నే మురళి విమర్శించారు. స్వాతంత్ర్యం సాధించి 77 సంవత్సరాలు పూర్తయినా ప్రజల జీవనగమనంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. మోడీ నాయకత్వంలోనే వారి ప్రియ



స్నేహితులైన అదానీ, అంబానీలకు దేశ సంపదలైన ప్రభుత్వ సంస్థలను ప్రయివేటీకరణ చేస్తూ వాటిని అమ్ముతున్నాడని అన్నారు. దీని కారణంగా దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, పేదలు బ్యాంకుల్లో దాచుకున్న కష్టార్జితాన్ని సైతం వేల లక్షల కోట్లు రుణాలుగా ఇస్తూ... పేదలకు కుచ్చుటోపి పెట్టి అదానీ అంబానీలకు రూ. 12లక్షల కోట్లు రుణమాఫీ చేశాడని తెలిపారు. అదానీ అంబానీలను అందలమెక్కిస్తూ... పేదలపై అధిక ధరలు మోపుతూ అణగదొక్కుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి తరుణంలో ప్రతిపక్షాల గొంతునొక్కడంలో బ్రిటీష్‌లాంటి వారిని మించిపోయారని, దేశంలో ఎన్నో అమానవీన సంఘటనలు జరుగుతున్నా మోడీ మాత్రం విదేశీ పర్యటనలతో కాలక్షేపం చేస్తున్నారని విమర్శించారు. భారతదేశ ప్రజలకు నిజమైన స్వాతంత్ర్య ఫలాలు అందాలంటే సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే సాధమని, సమగ్ర ప్రణాళిక, విజన్ ఉన్న నాయకుడు సీఎం కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచాయని, అలాంటి నాయకుని పాలన ప్రస్తుతం దేశానికి ఎంతో అవసరమని తెలిపారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటానికి నాటి స్వాతంత్ర్య పోరాటమే స్ఫూర్తి అన్నారు. స్వాతంత్ర్య పోరాట స్మృతులను స్మరించుకోవడంతో పాటు సీఎం కేసీఆర్ చేపడుతున్న బంగారు తెలంగాణ సాధన యజ్ఞంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే వనమా..

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలకు కొత్తగూడెం నియోజక వర్గ శాసనసభ్యులు వనమా వెంకటేశ్వర రావు శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధను లకు హృదయపూర్వక నివాళ్లు అర్పించారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటానికి నాటి స్వాతంత్ర్య పోరాటమే స్ఫూర్తి అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు సాగుతుందన్నారు. సంక్షేమ రంగానికి విశేషమైన ప్రాధాన్యత కల్పించ డంతో ప్రజల జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాం గులు సమాజంలో గౌరవప్రదంగా బతుకుతు న్నారన్నారు.

# ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

- **హ్యూమన్ రైట్స్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవీలత**
- **నేడు హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..**

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**

ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే ఈరోజు మన అనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు. బ్రిటిష్ వారి దాష్య శృంఖలాల నుండి భారత ప్రజలకు విముక్తుని కలిగించిన స్వాతంత్ర్య సమరయోధులు అందరినీ గుర్తించుకోవాల్సిన అవసరం ఉన్నదని హ్యూమన్ రైట్స్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవీలత తెలిపారు. మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్, లాలాలజపతిరాయ్, జవహర్ లాల్ నెహ్రూ,సుభాష్ చంద్రబోస్, బాలగంగాధర్ తిలక్ ఇలా ఎందరో మహానుభావుల జీవితాల త్యాగ ఫలితమే మనము అనుభవిస్తున్న స్వాతంత్ర్యం అని తెలిపారు. బ్రిటిష్



వారు మన దేశ సంపదను కొల్లగొట్టి, భారతీయులను బానిసలుగా చూస్తున్న సమయంలో హింసా మార్గం ద్వారా కాకుండా, అహింసా మార్గం ద్వారానే స్వాతంత్ర్యం సాధించాలని దేశ ప్రజలందరికీ తెలియజెప్పి, మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం రావడంలో, దేశప్రజలను చైతన్యపరచిన తీరు ఎప్పటికీమరవలేమని పేర్కొన్నారు. మహాత్మా గాంధీకి తోడుగా ఎందరో మహానుభావులు అందరూ ఏకతాటిపై సాధించిన విజయమే మన భారత దేశ స్వాతంత్ర్యం అని, మనకు స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో ప్రతి ఇంటిపై మన జెండా రెపరెపలాడాలి,మన దేశ ఘన కీర్తిని ప్రపంచ దేశాలకు చాటి చెప్పాలని హ్యూమన్ రైట్స్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవీలత కోరారు.

**నేడు హ్యూమన్ రైట్స్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు..**

కొత్తగూడెం పట్టణంలోని హ్యూమన్ రైట్స్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కార్యాలయంలో జాతీయ అధ్యక్షురాలు అలెం రమ ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.మాధవీలత ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు సమక్షంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరినీ ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు అల్లం వెంకటేశ్వర్లు హాజరుకానున్నారు.




## ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

- **కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి**
- **77వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన చైర్‌పర్సన్**

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**



ఎందరో త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యమని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలకు కొత్తగూడెం పురపాలక సంఘం చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి శుభాకాంక్షలు తెలిపారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పించి సేవలను కొనియాడారు. బ్రిటిష్ పాలకుల చేతిలో బందీ అయిన మన దేశాన్ని విముక్తి చేయడానికి స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు మరువలేనివన్నారు. నాటి పోరాట వీరులు, జాతీయ ఉద్యమ నాయకులకు దేశంపట్ల ఉన్న నిబద్ధత, దేశభక్తి వల్లనే దేశానికి స్వాతంత్ర్యం లభించిందన్నారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ వైపు పయనిస్తుందన్నారు. ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండాగా అనేక చారిత్రాత్మకమైన పథకాలకు శ్రీకారం చుట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి ప్రారంభించిన రైతుబంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, దళితబంధుతోపాటు అనేక సంక్షేమ పథకాలు దేశ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలను సొంతం చేసుకున్నాయన్నారు.

## ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గద్దల రమేష్

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**



77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని యావత్ దేశ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు, దంతెలబోరా ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన త్యాగధనులకు హృదయపూర్వక నివాళ్లు అర్పించారు. తెల్లదొరల బానిసత్వపు సంకెళ్ల నుంచి యావత్తు భారతజాతికి స్వేచ్ఛను అందించిన శుభ దినమన్నారు. స్వాతంత్ర్యం నాటి నుంచి నేటి వరకు ప్రజలకు సంక్షేమం అందించడంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీకే ఉందని, రాబోవు రోజుల్లో కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీనేనని కాంగ్రెస్ పార్టీ పాల్వంచ మండల అధ్యక్షులు, దంతెలబోరా ఎస్సీ కాలనీ సర్పంచ్ గద్దల రమేష్ తెలిపారు.

## ఎందరో త్యాగధనుల, ఉద్యమాల ఫలితమే స్వాతంత్ర్యం

**చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి**

**శామ్, ఆగష్టు14(కెరటం ప్రతినిధి)**



లక్షలాది మంది త్యాగధనుల ఉద్యమాల ఫలితంగానే స్వాతంత్రం సిద్ధించినదని, స్వాతంత్రం ఫలాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామని చుంచుపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు బాదావత్ శాంతి అన్నారు. స్వాతంత్ర్యం సిద్ధించి 77 సం:రాలు పూర్తి అయిన సందర్భంగా చుంచుపల్లి మండల ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాల ఫలితంగా మహాత్మా గాంధీ వంటి మహోన్నత మూర్తులు శాంతియుత పోరాటం వలన స్వాతంత్రం సిద్ధించిందన్నారు. కేసీఆర్ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటానికి నాటి స్వాతంత్ర్య పోరాటమే స్ఫూర్తి అన్నారు. కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమం శరవేగంగా ముందుకు సాగుతోందన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో బంగారు తెలంగాణ వైపు పయనిస్తోందన్నారు. ప్రతిష్టాత్మకంగా భావించి ప్రారంభించిన రైతుబంధు, రైతు భీమా, ఆసరా పింఛన్లు, మిషన్ భగీరథ, దళితబంధుతో పాటు అనేక సంక్షేమ పథకాలు దేశ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రశంసలను సొంతం చేసుకున్నాయన్నారు.